మండలంబునఁ గీర్తి లభింపఁజాలము. (అని బాణునిదగ్గఱకు వచ్చి) వత్సా! ఆగుమాగుము, (అని చేతులు గట్టిగ బట్టుకొనును.)

బాణు—అయ్యా! మీరలెవ్వరో నాకు దృగ్గోచరంబుగా నన్ను విడువుడువిడువుడు. (అని వదలించుకొనఁ జూచుచుండును.)

శం—నాయనా! బాణాసురా! ఇదేమివిపరీతము; ఇట్టికార్య మాచరింపఁ బనుగుదు చూసితివరా? ఇటు వినుము.

మ. వినుమో దైత్యకులాగ్రగణ్య బహుళో । ర్వీమండలిన్ గల్గు స
జ్జనబృందంబున కేనె రక్షకుఁడనై । సంకల్పమాత్రాన నే
ర్పున రక్షించెదువాఁడ నిన్నటుల సమ్మోదంబుతోఁ జూచితిగా
వున నీకోర్కె లెఱుఁగఁ జేయుమిఁక నింపుల్ గూర్తు నిస్తంత్రతా.

కుమారా! నీతపశ్శక్తి కెంతయు మెచ్చితి. నీయభీష్టంబు నీడేర్చెద. నన్నొకసారి వీక్షించి నీచక్షువుల కానంద బుఁ గూర్చుము.

బాణు—(తేఱిపాఱఁజూచి) పాదములపైఁబడి మహేశ్వరా! ధన్యుఁడను.

మ. కనులున్నందుకు సార్థకంబిపుడు వే । డ్క న్నిమ్ము సేవింపఁగా
దన రెన్ గాని భవత్కృపారసము నొం । దన్ గోరెద న్నేఁడు ఓ
యనఘా! పాపలతాలవిత్రి! గిరి క । న్యాచిత్త సారంగశో
భన దివ్యాంగమహేశ! ఈశ! హరదే । వా! నన్ను రక్షింపవే.

శంక—(లేవనెత్తి) అసురకులాలంకార! బాణాసుర! త్వదభీప్సితం బెఱుంగఁజేయుము. సత్వరంబుగా నెఱవేర్చెద.

బాణు – దేవదేవ! నాహృదయాంతరంబునఁ గలకోరికఁ దెల్పెద వినుఁడు.

ఉ. దేవమహానుభావ! విను । తింతు నుమాసతితోడఁగూడి యిం
పావహిలంగమత్పురి క । వాటమునందున నీవు నిల్వనా

మ. ఫలపుష్పాంచితభారమైన తరువెల్లభంగిఁ సమోదారతఁ
జెలువారఁ గృపనోమితత్ఫలములఁ ; జేకూర్చునో మానవా
ఖిలకత్యంతమునేను నీపురిని విల్లుంబూని రక్షింతు నీ
బలగంబుఁ నినుగీర్తి కామునిగఁసల్పంజేసిధాత్రీస్థలిఁ.

ఇందేమాత్రము సందియంబుఁ జెందవలదు. నీవిఁక గృహంబునకేగి సుఖంబుగా వర్తింపుముపొమ్ము.

బాణు:—మహాత్మా! తావకావ్యాజవిలోకన ప్రాప్తుండనగుటంజేసి కడుధన్యుండనైతి. ధన్యుంతనైతి. ఇంక నాకుఁ గావలయున దేమున్నది.

శం—నాయనా! నే నఱిగివచ్చెద. (అని నిష్క్రమించును.)

బాణు—(తనలో) ఆహా! ఏమినాయదృష్టము? త్రిభువనాధారుండగు నీగరళకంఠుండు నాయెడఁ బ్రసన్నుండుగాఁగ నా కేకొఱఁ తలుండును?

చ. ఇడుములఁ బాపి న న్నిపు డహీనకృపామతితోడ బ్రోవఁగా
గడునెడలోననెంచె నిలఁ గౌరి మనోహరుఁ డాదరించి యి
య్యెడనను బోలువాఁడు గలఁడే పదునాల్గుజగంబులందుఁ బే
ర్వడసిసుఖించెదఁ మిగుల బాహుపరాక్రమ శోభితుండనై.

నాకై యెదిరిజూచు మత్పరివారంబును గలసికొని సుఖంబుగా కాలముఁ బుచ్చెదఁగాక. (అని నిష్క్రమించును.)

[శయ్యాగారమున ఉషాకన్య ప్రవేశించి]

(తనలో) ఆహా! ఏమీస్వప్నమహిమ! అజగన్మోహనాకారుఁ డెవ్వఁ డోగాని కంతువసంతజయంతనలకూబరాది మహాభాగుల కన్న మిన్నయగుచు దివ్యస్వరూపలావణ్యంబులచే నలరారుచు నవమన్మధ వికారుండగుచు సంపూర్ణ శరచ్చంద్రచంద్రికా సదృశ ముఖారవిందుఁ డగునాయుందగానిసుందరాకృతియే

డి. (ఇంచుక యూరకుండి) ఓహో! ఏమిది! క్రూరపన్నగదంష్ట్రాభీల విషానలజ్వాలాసమూహంబులవలె నలరు నీమాటలకు లెవ్వరివి చెప్పుమా! (ఆలోచన నభినయించి మన్మథునిందలంచి) ఓయీ! మదనుఁడా! అదయుండవై పదనుశరాళిం బదనుగూర్చి నన్ను దూయుట నీకిది తగునా కఠినకదనా.

మ. పరమాహ్లాదమె కాననంబటుల భామల్ పూరుషుల్ సింహసూ
కర శార్దూలములట్లు పుష్పశరముల్ కాఠిన్యశక్తిం బిగన్
బరఁగన్ నీవొక వేటకానివలె గర్వస్ఫూర్తిచే మర్త్యులన్
గరుణన్ జూడక కష్టపెట్టఁదగు నా కంజాస్త్ర మీనధ్వజా.

సూనశరా! మానవులను బెంచు మేనమామ పూనికను బాసికొని యాతనీనురాలి నవమానించుటే పరిహాసమా? అమరాచారుని పరివేషమాత్రంబున నీతోడిబాలికను నుటంగిలయు జేయుటగా? ఆకలుషుని కిరణపరిహారములు సోకినంతలనే నిశ్చేష్టయై పెంపున తగులంబడుట నీక్షింపవా? అమర్త్యస్త్రీసమాగులను షట్పదంబులను దమ్మిచెరసాలలందు బంధించుట గనుంగొనకుంటివా? ఆ క్రూరచరితుండు నీవైరియగు శంకరుజటాజూటంబున నివసించి నృత్యమొనర్చుట తెలియదా? అట్టిద్రోహికి అట్టిమహాచారపరాయణునకు నీవు చేయూతనొసంగఁ బూనితివా? మన్మథా! నీవట్టికూళవు గనుకనే గరళకంఠుఁడు తన కంటిమంటచేఁ గాల్చివేసెను శౌర్యమడంగలేదు కదరా?

గీ. చింతచచ్చినఁ బులుసు చావంతయైనఁ
జావలేదనుకొంటివి ! శంభుకంటి
మంటచేతను గాలి రతిమానకుమార
యిటుల బాధింప నెంతువే ! కుటిలహృదయ.

ర్పుజూచి నా హృదయాబ్జముల్ మిగులఁ దగ్గంబేర్చి బంధించు సుం
దరుఁడా వానినిఁ గూడకే నీటుల చింతంబాయు దీర్ఘాత్రిలోన్.

కాంతామణీ! ఈచతుర్దశభువనంబులయందాతని సరివచ్చు వీరపురుషుండెందైనఁ గలఁడా? ఆనవమోహనాంగుని సరసఁ జేరకున్న నాహృత్కోశంబు భిన్నభిన్నంబుగా వెతలగుందునా? ఆరాజన్యచూడామణి కన్యాంగలక్ష్మియై యేలు సుదతీమణిభాగ్యమే భాగ్యము; ఆమెదే సౌఖ్యము.

చిత్రి—రాజకుమారీ! నీపలుకు లెంతయు వింతగానున్నవే!

ఉ. లాదనివారిపాంథులకు ! నాసపహించి చరించురీతిలో
పొందినతృష్ణ దా చప్పట ! భూములసీయుచు గోరుకైవడిన్
సుందరి నీవు పల్కుటలు ! చోద్యము స్వప్నగతప్రియాంగుఁడన్
బొందఁదలంపఁగాఁ దగునె ! పూజ్యులువిన్న హసింపకుందురే.

అబలా! యిట్టిస్వప్న వదలిపెట్టి మనసు స్థిరపరచుకొని సుఖింపుము; సుఖింపుము.

ఉషా—చెలీ! వేయేల; ఆదివ్యపురుషునిఁ జేపట్టక త్రుటికాలమైన జీవింపఁజాల.

చిత్రి—(తనలో) అక్కటక్కటా! ఏమి యీ మోహనోనిశ్చయము. తాబ్బనకుండెటికి మాటేకాళ్ళను నటుల స్వప్నమందు వీక్షించినవానినభిలషించి యిట్టి దృఢమనస్కురాలై యున్నది. కానిమ్ము; మచ్చికకొలంది సహాయమొనరించెద. (ప్రకాశముగా) యుగ్మలీ! నీమనంబున నిల్పినపురుషపుంగవునే స్వీకరింప నెంచియుంటివా?

ఉషా—ముమ్మాటికి. నామహాభాగునిఁ దప్ప నన్యులవరింపఁజాల, వరింపఁజాల.

మిగుల మృదుమధురస్వనం బామూల వినుపించుచున్న యదటు జూడుము.

ఉ. లేతయిగుళ్ళు చక్కఁగ ఫలించిన హస్తఫలాళి మెక్కి సం
ప్రీతినిఁ గోకిలద్వయము । వేడ్క నమోఘము సుస్వరంబులన్
ఈతరిఁ గూఁ కుహూయనుచు । నెంతయు పల్కుచునున్న విమ్మెడన్
శీతలమందమారుతము । జెల్వుగ గ్రోలెను ప్రాణమోప్రియా.

(అని భుజమునిముఱుచు నిలచియుండును.)

అని—(తనలో) అబ్బా! ఏమి దీనిసాహసము. ఏమి యీయాగడము. నామాటల మఱపించుచు తనమనోభీష్టంబుఁ దీర్చుకొన నెంత వింతమాయలు పన్నుచు నాస్వాంతంబు నాకర్షింపుచున్నదే. ఔరా స్త్రీలసాహసమెట్లుంగ నాహరిహరామరేంద్రాదులకైన నలవికాదుగదా. (ఆలోచించి) కటకటా! ఏమిది. మేఘమధురస్వానమున నాహృదయాంతరాళంబు కలతఁ బొందుచు, నాధైర్యసాహసంబు లడుగంటుచు నీమగువకరస్పర్శానశిష్టంబున మోహాలత యల్లిబిల్లిగ నల్లుకొనుచున్నయదేమిచిత్రము!

గీ. అరయఁ గోమలియనెడి దివ్యాగ్ని చెంత
పురుషుఁడను నాజ్యఘటమును । యిరవుగాను
నిలిపియుండిన కరఁగక । నిముసమైన
పూర్వమున్నట్లులుండునె । భూతలమున.

అయిన నిట్లు తెలిసియూఁచెదగాక. (ప్రకాశముగా)

గీ. మరులు గొనవట్టివానిపైఁ । దయఁజేసినవు
ప్రేమనొంది వరించిన । కీర్తినెంచ
సంధునకు దర్పణంబిడి । నట్లు మఱియు
పుంస్త్వహీనునకేమి యీ । పొసఁగు వంథ.

(తెరలో)

ఉ. ఎవ్వఁడవోరి క్రూర! మది । రేక్షణ నొంటిగ సంచరించు నీ
పుష్పవనంబుఁ జేరి కడు । మూర్ఖుఁడ వై కనుమిన్నుఁ గానకే
క్రొవ్వున నామపుత్త్రికను । గూడఁగ నెంచెదు దుర్మదాంధ నీ
కెవ్వరు అడ్డువచ్చెదరొ । యేనిటఁ జూచెద నేడు బాలిశా.

ఉషా—(అనిరుద్ధునిఁ గౌఁగిలించుకొని, భయమున) నాథా! అదిగో; దండతాడితభుజంగంబు భంగి మండిపడుచు గదాదండము గిర గిర ద్రిప్పుచు మత్తవేదండంబురీతి నఖండగాఢాహంకారాక్రాంతుం డగు మజ్జనకుం డిదే మిమ్ముఁ బట్టికొనఁగాఁ బోలు వచ్చుచున్నాఁడు. ఈతని పేరు విన్నమాత్రంబున సకలయక్షరాక్షసదేవాధీశ్వరులకే గర్భనిర్భేదకమగును గదా! దేవా! యింక మన మేయుపాయంబునఁ బ్రాణంబులఁ గాపాడుకొందము. మహేశ్వరా! నా దేహము గడగడ వణంకుచు నోటమాటరాక నుడి తడబడుచున్నయది. అబ్బా! నా కనులు మిఱుమిట్లు గొల్పుచు కుమ్మరిసారెవలె గిరగిర కాలచక్రము తిఱుగుచు నాయంతరంగంబున భయతరంగంబు లుప్పొంగుచున్నయవి. హా! దుర్భరము.

అని—(వీపున చేయి వైచి) భీరురాలా! వలదు; భయపడవలదు. నిశాటచరీపంక్తిచమూచయారణ్యవీతిహోత్రుండనైన నొప్పు యదుకిశోరసింహుండనై, సంక్రందనాద్యనేకదేవతానికరంబులకు జేయుండనై, క్రూరోరగదంష్ట్రాభీలవిషానలకీలికాసమూహంబులఁ జాలు దివ్యాస్త్రపారీణుండనై యలరు నీయనిరుద్ధకుమారుండు నీయండనుండ భీతిఁ జెందనేల? సామదానభేదదండోపాయంబులం దేయుపాయంబుచే నైన నాతఁడు చిక్కఁబడకుండునా?

ఉషా— ప్రియా! దురాత్మునికాధర్మరహస్యంబులు తెలిపిన సార్థకమే మున్నది. భుజగర్వాంధుండగు నాతని సంగ్రామరంగంబున జయించు నుపాయంబరసి నన్ను రక్షింపుఁడిదిగో ప్రళయాంతకునిభాతి నిటే వచ్చుచున్నాడు. ప్రాణవల్లభా! నేనతనిఁజేరి సవినయంబునఁ బ్రార్థించిచూచెద. మీరిందేయుండుఁడు.

అని— అబలా! నీవాలీల జరిపిన నతండాగ్రహింపక అనుగ్రహించునా?

ఉషా— పదములపైఁబడి వేఁడుచున్న నాఁడుదానిగోడాలకింపక దూఁకునా?

అని— మంచిది. (ఉషాకన్యముందుకు నడచును.)

[బాణాసురుఁడు భటులు ప్రవేశము. పైపద్యము జదువుచు]

ఉ. ఎవ్వఁడవాఁడు క్రూరమది? రేక్షణాలోఁటిగ సంచరించుచున్.

ఉషా— జనకా! రక్షింపుము. రక్షింపుము. (అని కాళ్ళపైఁబడును.)

బాణా— ఛీ! కులటా! పాపీ! పో! పొమ్ము. పొమ్ము. (అని తన్నును.)

ఉషా— తండ్రీ! శైశవంబాదినన్నల్లారుముద్దుగఁ బెంచి పెద్దగా నొనర్చి నాముద్దుముచ్చటలచే ప్రొద్దులుపుచ్చుకొను నీవేనాఁడు నిగ్రహించి కాలఁదన్న నాగోల నాలకించువారెవ్వరు. నాయనా! మానంబారవదించిన పురుషసింహానియుండింత కనికరము లేక శ్రీమలపాలుగావింప ధర్మమగునా? జనకా! నన్ను గాపాడవా! దేవా! దైత్యకులసార్వభౌమా?

బాణా— ఓసీ! పాంసురాలా! నీడీనాలాంప. బు లిరాజవల్లభుని పేనులకు ముల్కులవలెఁ దోఁచుచున్నయవి. ఛీ! ఛీ! కులటా! మనీయవంశార్ణవంబున బడబానలంబుచందంబున జన్మించిన నీముఖంబిఁకఁ జూడఁజాలఁ జూడఁజాల. (అని త్రోసిపుచ్చి- అనిరుద్ధుని సమీపించి) ఓరీ! దురాచారపరాయణా! కులపి

చం. సతి పతిఁ బొందఁగోరి మన । సారవరించినవానినైన స
మ్మతి నిసుమంతలేక బహు । మానుడనై కనుమిన్నుఁగానకే
వెతలనుఁ గూర్పఁగాఁ దగునె । నీరజనాభికి ధర్మమౌనకో
గతజలసేతుబంధనము । కైవడి యొప్పదె దానవేశ్వరా.

హా! దైవమా! నేనేమిసేయుదును. నాహృదయవల్లభుని బంధించి రయంబునఁ జనుచున్న నాతండ్రి యవివేకమేమని లెక్కింతును. (ఆలోచించి) నేనిచ్చట నెంతసేపోయిన నేమిలాభమున్నది. సదనంబున కరిగి యదయుండగు నాజనకుని మరలఁ ద్రిప్పఁజూచెద.

(ఉషాకన్య నిష్క్రమించును.)

[ద్వారకానగరము సభాంతరమున బలరాముఁడు, కృష్ణుఁడు, సాత్యకి, ప్రద్యుమ్నుఁడు విచారమునఁ బ్రవేశింతురు.]

ప్రద్యు—తండ్రులారా! పుత్రవియోగశోకసాగర కల్లోలకోలాహలితుండనగు నావీనులకు మీ రనుపల్కులెంతయుఁ గఠినశూలంబులవలె నాటుచున్నయవి. ఆకుమారశేఖరుని, అనవమోహనాంగుని; నాముద్దులయ్యను; నాహృదయాహ్లాదకరుని నెడఁబాసి సజీవుండనై యుండుటకన్న మృతినందుటయే సమంజసముగా నున్నది.

బల—వత్సా! యిదేమిటోయి. ధీరశిఖామణివై యిట్లు విలపించుట భావ్యమగునా? ఆకుమారసింహుఁ డేదురాత్ములచే జిక్కెనను నిమేషకాలంబున జయించు భుజబలవిశాలురమగు మేముండ నీవేల బేలవలె గోలసేయుచు జాలిఁబూనెదవు?

కృష్ణ—తనయా! విచారింపకుము. ఈత్రిజగంబులందెందున్నను శత్రునిర్భిన్నతమాంబులగు నీవీరశరశరాసనంబులచే శాత్రవసమూహంబును దృటిలోపలఁ జంపి నీకుమారు నప్పగించెదము.

## తృతీయాంకము.

నార—నాయనా! హలాయుధా! నీయనుజుండు ఇంత చింతాక
లితమతియై వెలయుచున్నాఁ డేల ?

బల—ఋషికుంజరమా! మా [illegible] ?

నార—అదేమి యట్లనుచుంటివి?

కృష్ణు—నిరర్థకంబుగా మనంబు వ్యర్థపరుప చింతింపక సార్థకమే మున్నది.

నార—వత్సా! గోపాలకృష్ణా! నీవాక్యంబులలోఁగల యర్థము నాకు స్ఫురించుటలేదు.

తే. గీ. సమదచతురంగ భుజబల । శాలివగుచు
సురలకైనను గెల్వ శ । క్యంబుగలిగి
యాదిమధ్యాంతకుఁడవైన । యలఘునీకు
సాధ్యపడనట్టి కార్యమే । జగతిఁగలదె.

జగన్మోహనాకారా! నిఖిలాండకల్పితంబగు ప్రపంచలౌకిక శరీరధారకుల కగమ్యంబగు మహాత్మ్యకార్యసిద్ధిగల నీకును చింతయేనా ?

కృష్ణుఁ—బ్రహ్మమానససంజాతా! నాపినాయనమునకుఁ గారాగారము నె ఱింగించెడి నాలుక ఘృంగు.

చ. సుదతియుఁ దానుఁగూడి సుఖ । ము ప్రీతి మునింగిన నాదుపౌత్రికున్
సదములసుప్రభావ సర । సప్రతిభాయుతు నిర్విశేషము
దదయుఁ డెవండో కూర్చుచును । మదంబునదాన హరించె జుమ్మి నా
రదమునిచంద్రమా! హృదయ । రంగము ఘోషిలఁ జింతఁ గొల్పెడున్.

తే. గీ. పుత్రశోకాగ్నిచే నాదు । పుత్రికయట
సుదతిరతియును నిటబడు । చున్నవార్లు
చూచి సహింపఁ జాల నే । సురమునీంద్ర
యొక్కఁగియుండినఁ దెల్పవే । కరుణతోడ.

కృత్రిమము లేక యెవ్వని । గూల్చినావో
వ్రేలు జూపించి చెప్పుమో । బాలకృష్ణ.

యమునందనా ! నీపరీక్షా విశేషంబులఁ గట్టకట్టి వచ్చినదారింబట్టుము. లేదేని నాపాశుపతాస్త్రంబున కెరయగునుప్పుగాక (అని పాశుపతాస్త్రముఁ దాల్చును.)

కృష్ణుఁ—మహేశ్వరా ! భవద్వక్రిమాటలోన మే నెఱుంగనిదియా.

సీ. భస్మాసురుఁడు నిన్ను । భస్మంబుగాఁజేయ
దలఁచిన నాఁడునీ । తెలివిగంటి
రావణు డాడిచే । రక్షింపనను జేరి
మొఱ్ఱలుకొనుటనే । నెఱిఁగియుంటి
అర్ధనారీశ్వరుం । డనుచు లోకులుపల్క-
నీనుల కింపుగా । వినుచునుంటి
శరభరూపంబున । నరకేసరిం డాసి
నీవుచెందిన పాటు । నెఱిఁగికొంటి
తే. గీ. ననుచు మాటలనన్నిట । నాడఁజొచ్చి
నావటరసిగ్గు లేక పినాకహస్త
చాలుఁ జాలింకఁ దెలిసెని । శౌర్యమెల్ల
రజతగిరిచేరి బ్రదుకుమో । రాజమౌళి.

ఓయీ ! వృధావాక్ప్రయాసంబున నేమిలాభము ? రణకుశల చాతురీ ప్రతిభాన సంపన్నుండ వౌదువేని నారంగస్థలంబున యుద్ధమొనర్చి బలాబలంబులు గుర్తింతము రమ్ము.

శంక—కృష్ణా ! నీవనగొల్లయువతులచేత వినోదంబులగు మాటలచేఁ బోటుతనముఁ జూపువాఁడనుగాను. రా, రమ్ము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

